# టీఎస్‌పీఎస్‌సీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

## పేపర్ - I ప్రశ్నపత్రం, జవాబులు

No. of Questions: 100 Maximum Marks: 100 Time: 90 Mnts.

ప్రతిభ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) అక్టోబరు 29న నిర్వహించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పేపర్ - 1 జనరల్ నాలెడ్జ్ (A సిరీస్) ప్రశ్నపత్రానికి నిపుణులు రూపొందించిన సమాధానాలు ఇస్తున్నాం. ఇవి కేవలం అభ్యర్థుల అవగాహన కోసం మాత్రమే. కమిషన్ విడుదల చేసే 'కీ' నే అంతిమంగా పరిగణించాలి.

### జనరల్ నాలెడ్జ్

1. కిందివాటిలో ఏది బయోమాస్ శక్తి ఉత్పత్తి మూలకం కాదు?
జ: అణుశక్తి

2. భూకంపాల శాస్త్రీయ అధ్యయనాన్ని ఏమంటారు?
జ: సిస్మాలజీ

3. కిందివాటిలో ఏది వృక్ష / మొక్కల సంబంధిత హార్మోన్?
జ: సైటోకైనిన్

4. ఆప్టికల్ ఫైబర్ అనేది కిందివాటిలో ఏ విధానం ఆధారంగా పనిచేస్తుంది?
జ: సంపూర్ణాంతర పరావర్తనం

5. కిందివాటిలో దేని కోసం వనరులను కాపాడినట్లయితే (రిజర్వు చేసినట్లయితే) సుస్థిరమైన అభివృద్ధిగా చెప్పవచ్చు?
జ: ప్రస్తుత కాలపు అవసరాలను భావి తరాల అవసరాలతో సమతౌల్యం చేసుకుంటూ రక్షించుకోవడం

6. 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' 2017 నేపథ్యం (థీమ్) ఏమిటి?
జ: ప్రకృతితో ప్రజలను మమేకం చేయడం

7. పోర్క్ అనేది దేని మాంసం?
జ: పంది

8. కిందివాటిలో బయోగ్యాస్ డైజెస్టర్‌తో సంబంధం లేనిది ఏది?
జ: ఎలక్ట్రికల్ శక్తి

9. 2017 ఏప్రిల్ నెలలో 'గోల్డ్‌మ్యాన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రైజ్' ను కిందివారిలో ఎవరికి ప్రదానం చేశారు?
జ: ప్రఫుల్ల సమంతర

10. సజీవుల నాలుగు ప్రాథమిక అవసరాలు:
జ: ప్రాణవాయువు, నీరు, ఆహారం, ఆవాసం

11. జీవ వైవిధ్య స్థాయుల్లో చేర్చనిది కిందివాటిలో ఏది?
జ: జనాభా

12. ఎడారీకరణను నియంత్రించే చర్యలు ఏవి?
A. అటవీకరణ
B. పంటల పునరావృతం, మిశ్రమ పంటలు
C. మురికి కాలువల ద్వారా లవణ లక్షణాలను తొలగించడం
సరైన జవాబును ఎంపిక చేయండి.
జ: A, B, C

13. విపత్తు జరగకముందే సంసిద్ధ చర్యలను వేటిని తగ్గించడానికి తీసుకోవాలి?
A. జీవ మరణాలు
B. కీలకమైన సేవల అంతరాయం
C. విపత్తు సంభవించినప్పుడు జరిగే నష్టం
సరైన జవాబును ఎన్నుకోండి.
జ: A, B, C

14. విపత్తు నిర్వహణ చక్రంలోని కార్యకలాపాలను అమర్చండి.
A. అత్యవసర స్పందన కార్యకలాపాలు
B. స్పందన, రికవరీ కార్యకలాపాలు
C. తీవ్రతను తగ్గించడం, సంసిద్ధంగా ఉండటం
సరైన జవాబును ఎన్నుకోండి.
జ: A, C, B

15. 'తెలంగాణ ఎట్ ఎ గ్లాన్స్ - 2017' నివేదిక ప్రకారం, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్నింటిలో అక్షరాస్యతా రేటు విషయంలో తెలంగాణ రాష్ట్ర స్థానం ఏది?
జ: 31వ స్థానం

16. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా వేటి మధ్య ఉంటుంది?
జ: 77° 15' తూర్పు రేఖాంశం నుంచి 81° 19' తూర్పు రేఖాంశం వరకు

17. భారతదేశపు పశ్చిమ తీర ప్రాంతంలోని నౌకాశ్రయాలు ఉత్తరం నుంచి దక్షిణానికి ఏ క్రమంలో ఉన్నాయి?
జ: ముంబయి, మార్మగోవా, మంగళూరు, కొచ్చిన్

18. వాతావరణంలోని ఏ పొర తంతి సందేశ సమాచారాలలో (టెలీ కమ్యూనికేషన్స్‌లో) ఉపయోగపడుతుంది?
జ: ఐనో ఆవరణం

19. అత్యల్ప పురుషుల అక్షరాస్యతా రేటు (శాతం) ఉన్న కేంద్రపాలిత ప్రాంతం ఏది?
జ: దాద్రా, నగర్ హవేలీ

20. ఆర్థిక వృద్ధిని సాధించడం వల్ల వ్యవసాయ రంగంలో పనిచేసే శ్రామిక శక్తి:
జ: తగ్గుతుంది

21. వరి పంటను ప్రధానంగా పండించే కాలం:
జ: ఖరీఫ్

22. తెలంగాణలో గత 15 సంవత్సరాలలో ప్రధాన నీటిపారుదల వనరు ఏది?
జ: చెరువులు

23. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి సంబంధించి కిందివాటిలో ఏ వివరణ సరైంది కాదు?
జ: ఉపాధి కల్పించని పరిస్థితిలో నిరుద్యోగ భృతిని చెల్లించాలి

24. ఈ కిందివాటిలో భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణ, చట్టం నిర్ణయించిన ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు కలిగిన పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను రాజ్యం అందించాలని పేర్కొంటుంది?
జ: ప్రకరణ 21 ఎ

25. భారత రాజ్యాంగ పీఠికను (ప్రియాంబుల్) దీని ఆధారంగా సమకూర్చారు:
జ: లక్ష్యాలు, ఆశయాల తీర్మానం

26. తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ని జిల్లాలలో 80 శాతం లేదా అంతకు మించి శ్రామికులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు?
జ: 4

27. ఈ కింది పదాలు భారత రాజ్యాంగ పీఠికలో కనిపించే వరుస క్రమం:
A. ప్రజాస్వామ్య B. సామ్యవాద
C. సర్వసత్తాక D. లౌకిక E. గణతంత్ర
జ: C, B, D, A, E

28. విద్య ఒక శాసన అంశంగా ఏ జాబితాలో ఉంది?
జ: ఉమ్మడి జాబితా

29. దేశ పాలనకు సంబంధించి భారత రాజ్యాంగంలో ఈ కింది వాటిలో ఏవి ప్రాథమికమైనవి?
జ: ఆదేశిక సూత్రాలు మాత్రమే

30. లోక్‌సభలో వార్షిక కేంద్ర బడ్జెట్ నెగ్గని పక్షంలో...
జ: ప్రధానమంత్రి, తన మంత్రిమండలి రాజీనామా సమర్పిస్తారు

31. పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ సిఫారసుల్లో అత్యంత ప్రధానమైంది ఏది?
జ: పంచాయతీరాజ్ సంస్థలకు నిర్దిష్ట పదవీకాలం

32. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న రాజ్య మంత్రుల స్థానం ఏమిటి?
జ: వారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులే కానీ క్యాబినెట్ సభ్యులు కారు

33. సుప్రీం కోర్టుకు ఉన్న కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించే అధికారం దేనిలో భాగం?
జ: ప్రాథమిక (ఒరిజినల్) పరిధి

34. ఈ కింది అంశాలను పరిశీలించండి.
A. భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను భారత రాష్ట్రపతి నియమిస్తారు.
B. కేంద్ర ప్రభుత్వం లేదా ఏ ఇతర రాష్ట్ర ప్రభుత్వంలోని ఏ ఇతర పదవికైనా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అర్హత కలిగి ఉంటారు.
C. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే కారణాలు, పద్ధతిలో మాత్రమే పదవి నుంచి తొలగించగలరు.
సరైన జవాబును ఎంపిక చేయండి.
జ: A, C మాత్రమే

35. తన విశిష్ట సంఘ సంస్కరణాత్మక సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం నుంచి 'భారత రత్న' బిరుదు పొందిన సంఘ సంస్కర్త:
జ: డి.కె. కార్వే

36. కేరళలో మత, సంఘ సంస్కరణోద్యమానికి గట్టి పునాదులను వేసిన సంఘ సంస్కర్త:
జ: నారాయణ గురు

37. ఆంధ్ర మహాసభ కార్యకలాపాల్లో, తెలంగాణ రైతాంగ ఉద్యమంలో ముఖ్య భూమిక వహించిన వ్యక్తి:
జ: స్వామి రామానందతీర్థ

38. జాబితా 'A' లో ఉన్నవాటిని, జాబితా 'B' లో ఉన్నవాటితో జతపరచండి.

| జాబితా 'A' | జాబితా 'B' |
|---|---|
| A. రామకృష్ణ మఠ్ | 1. సయ్యద్ అహమ్మద్ |
| B. దివ్య జ్ఞాన సమాజం | 2. స్వామి వివేకానంద |
| C. అహమ్మదీయ ఉద్యమం | 3. మేడమ్ బ్లావట్స్కీ |
| D. వహబీ ఉద్యమం | 4. మీర్జా గులాం అహమ్మద్ |

సరైన జవాబును ఎంపిక చేయండి.
జ: A-2, B-3, C-4, D-1

39. జాబితా 'A' లో ఉన్నవాటిని, జాబితా 'B' లో ఉన్నవాటితో జతపరచండి.

| జాబితా 'A' | జాబితా 'B' |
|---|---|
| A. చీరాల పేరాల పోరాటం | 1. పర్వతనేని వీరయ్య చౌదరి |
| B. పలనాడు సత్యాగ్రహం | 2. చౌరీ చౌరా |
| C. పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమం | 3. కన్నెగంటి హనుమంతు |
| D. సహాయ నిరాకరణ ఉద్యమం నిలుపుదల | 4. రామదండు |

సరైన ఐచ్ఛికాన్ని ఎంపిక చేయండి.
జ: A-4, B-3, C-1, D-2

40. 1933 పాట్నా కాంగ్రెస్ సమావేశంలో స్థాపించిన కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీకి ప్రథమ అధ్యక్షుడైన వ్యక్తి:
జ: ఆచార్య నరేంద్రదేవ్

41. 'వందేమాతరం' పత్రికా సంపాదకుడు:
జ: అరవిందో ఘోష్

42. ప్రఖ్యాత గ్రంథం 'భారతదేశంలో పేదరికం, విరుద్ధ బ్రిటిష్ పాలన' (పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా) రచయిత:
జ: దాదాభాయ్ నౌరోజీ

43. హిందూ - ముస్లింల సంఘీభావానికి సంకేతంగా నిలిచిన ఉద్యమం:
జ: ఖిలాఫత్ ఉద్యమం

44. ఈ కింది ఏ సంస్థ "Hyderabad for Hyderabadies" అనే నినాదాన్ని ఇచ్చింది?
జ: జమీయత్ రియా మహే నిజాం

45. ఈ కిందివారిలో సికింద్రాబాద్ పట్టణాన్ని నిర్మించిన రాజు ఎవరు?
జ: 3 వ నిజాం సికిందర్ జా బహద్దూర్

46. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సమావేశం జరిగిన ప్రదేశం:
జ: బొంబాయి

47. వరంగల్ కోట నిర్మాణాన్ని ప్రారంభించింది ఎవరు?
★ సరైన జవాబు లేదు

48. 'పండితారాధ్య చరితం' రచయిత:
జ: పాల్కురికి సోమనాథుడు

49. రుద్రమదేవి పాలనా కాలంలో కాకతీయ రాజ్యాన్ని సందర్శించిన యూరోపియన్ బాటసారి:
జ: మార్కోపోలో

50. ఈ కింది పాటలను వాటి రచయితలతో జతపరచండి.

| పాట | రచయిత |
|---|---|
| A. అమ్మా తెలంగాణమా | 1. దరువు ఎల్లన్న |
| B. అయ్యోనివా నువ్వు అవ్వోనివా | 2. అభినయ శ్రీనివాస్ |
| C. వీరులారా వందనం | 3. గద్దర్ |
| D. ఉస్మానియా క్యాంపస్‌లో | 4. గూడ అంజయ్య |

సరైన జవాబును ఎంపిక చేయండి.
జ: A-3, B-4, C-1, D-2

51. ఈ కింది తేదీలను వాటితో సంబంధం ఉన్న ఘటనలతో జతపరచండి.

| తేదీ | ఘటన |
|---|---|
| A. 27 ఏప్రిల్ 2001 | 1. మిలియన్ మార్చ్ |
| B. 29 నవంబరు, 2009 | 2. టి.ఆర్.ఎస్. స్థాపన |
| C. 10 మార్చి 2011 | 3. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు |
| D. 2 జూన్ 2014 | 4. కె.సి.ఆర్. ఆమరణ నిరాహార దీక్ష |

సరైన జవాబును ఎంపిక చేయండి.
జ: A-2, B-4, C-1, D-3

52. తెలంగాణ అమరవీరుల స్థూపానికి సంబంధించి ఒక అసంబద్ధ వ్యాఖ్యను గుర్తించండి.
జ: దీన్ని 1946 - 51 కాలంనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వారి జ్ఞాపకంగా నిర్మించారు

53. 'వీర తెలంగాణ : నా అనుభవాలు, జ్ఞాపకాలు' అనే గ్రంథ రచయిత ఎవరు?
జ: రావి నారాయణరెడ్డి

54. దేన్ని పరిశీలించడానికి గిర్‌గ్లాని కమిటీని నియమించారు?
జ: 610 జీవో ఉల్లంఘనలు

55. దేశంలోనే అరుదైన గోదాదేవి ఆలయం ఈ కింది ప్రదేశాల్లో ఎక్కడ కలదు?
జ: విభజనపూర్వపు రంగారెడ్డి జిల్లా ఏదులాబాద్‌లో

56. తెలంగాణ వారు గర్వించదగిన ఛాయా చిత్రకారుడు (photographer) ఎవరు?
జ: రాజన్ బాబు

57. భారతదేశంలోనే అరుదైందిగా భావిస్తున్న డైనోసార్ శిలాజం ఈ కింది ప్రదేశాల్లో ఎక్కడ దొరికింది?
జ: విభజన పూర్వపు కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దుల్లో

58. ఘంటసాల గానం చేసిన భగవద్గీతకు సితార వాయించిన తెలంగాణ కళాకారుడు ఎవరు?
జ: మిట్ట జనార్దన్

59. తెలంగాణలో 'దత్తాత్రేయ స్వామి' ఆలయం ఎక్కడ కలదు?
జ: మక్తల్

60. అబ్దుల్ కలాం (మాజీ రాష్ట్రపతి) పేరును తలవెంట్రుకపై రాసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన తెలంగాణ సూక్ష్మ కళాఖండాల కళాకారుడు ఈ కింది వారిలో ఎవరు?
జ: దాసి సుదర్శన్

61. తెలుగులో లలిత గీతాలపై పరిశోధన చేసిన తెలంగాణ రచయిత ఎవరు?
జ: వడ్డేపల్లి కృష్ణ

62. తెలంగాణలో 'అపర పతంజలి'గా పేరుగాంచిన గోపాలపేట సంస్థాన ప్రభువు ఎవరు?
జ: కస్తూరి రంగాచార్యులు

63. తెలంగాణలో ప్రజా గాయకులుగా పేరుగాంచిన కింది వారిలో ఎవరు 'జ్ఞాపకాలు' అనే గ్రంథం రచించారు?
జ: జయరాజ్

64. 'జల సాధన సమితి' స్థాపకులు ఎవరు?
జ: దుశ్చర్ల సత్యనారాయణ

→

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net